e ESHAGNA

ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును

RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.



Registered No : APTEL/25/A1201


# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను


గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673



PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 27-11-2025 సంపుటి : 1 సంచిక :161 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఇకపై ఏపీలో ఆధార్‌ను మించిన ఫ్యామిలీ స్మార్ట్ కార్డ్స్..

వీటి ప్రత్యేకతలు ఏంటో తెలుసా?

ఏపీ ప్రజలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పబోతుంది. ఇకపై రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఆధార్‌ను మించిన సూపర్ స్మార్ట్ కార్డ్‌ను ఇవ్వబోతుంది. ఈ కార్డుతో లబ్ధిదారులకు అనేక రకాల ప్రయోజనాలు చేకూరనున్నాయి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలనీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు.

2

## కరెంట్ చార్జీల పెంపు లేదు..

తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..

తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. జీహెచ్ఎంసీ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం.. ఓఆర్ఆర్ వెంట ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేస్తూ మహానగరాన్ని మరింతగా విస్తరించింది. మరోవైపు విద్యుత్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి, మూడో డిస్కం ఏర్పాటు, అండర్‌గ్రౌండ్ కేబుల్ సిస్టమ్, కొత్త పవర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.





ఏపీలో కొత్తగా 3 జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం

## గ్రీన్ సిగ్నల్..!!

ఏపీలో కొత్తగా మూడు జిల్లాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. కొత్తగా మార్కాపురం, మదనపల్లెలతో పాటు రంపచోడవం కేంద్రంగా పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది..

ఆంధ్రాలో కొత్తగా 3 జిల్లాలు రాబోతున్నాయి. అవును.. మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కొత్తగా మార్కాపురం, మదనపల్లె, రంప చోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పు చేర్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకూ అంగీకారం లభించింది. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయించారు. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేయనున్నారు.

## అంగరంగ వైభవంగా అయోధ్య..

# ధ్వజారోహణం..!!

కాషాయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ..

ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. బాలరాముడు కొలువైన ఈ ఆలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

- ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది
- అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది
- గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ..
- గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేసిన నరేంద్ర మోదీ
- ఈ అపూర్వ ఘట్టాన్ని దాదాపు 7వేల మంది ప్రత్యక్షంగా తిలకించారు..
- ఆలయ శిఖరంపై 42 అడుగుల ఎత్తులో మోదీ ఈ ధ్వజాన్ని ఎగురవేశారు
- ప్రాచీన కాలం నుంచే మొక్కలు అంటుకట్టే విధానం ఉందనే దాన్ని ఇది సూచిస్తుంది
- ధ్వజారోహణ జరిగిన నేటి తేదీకి ప్రత్యేకత ఉంది. నేడు వివాహ పంచమి..
- ఈ విశిష్టమైన రోజున అదే అభిజిత్ లగ్న ముహూర్తంలో ధ్వజారోహణ కార్యక్రమం



**ధ్వజారోహణం.. ప్రత్యేకతలివే..**
అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయ్యిందనే దానికి సంకేతంగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని దాదాపు 7వేల మంది ప్రత్యక్షంగా తిలకించారు. గతేడాది జనవరి 22న ఈ ఆలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేసిన సంగతి తెలిసిందే. ఆలయ శిఖరంపై 42 అడుగుల ఎత్తులో మోదీ ఈ ధ్వజాన్ని ఎగురవేశారు. ఈ జెండా కాషాయవర్ణంలో 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పులో లంబకోణ త్రిభుజాకృతిలో ఉంది. దీనిపై రాముడి తేజస్సును, శౌర్యాన్ని సూచించేలా సూర్యుడు, కోవిదార చెట్టు, ఓం చిహ్నాలను బంగారు దారంతో చేతితో ఎంబ్రాయిడరీ చేశారు. ఐక్యత, సాంస్కృతిక పరంపర, రామరాజ్య ఆదర్శాలను ఈ జెండా ప్రతిబింబిస్తుంది. వాల్మీకి రామాయణం ప్రకారం.. కశ్యప మహాముని మందార, పారిజాత మొక్కలను కలపడంతో ఈ కోవిదార చెట్టు ఆవిర్భవించినట్లు చెబుతారు. ప్రాచీన కాలం నుంచే మొక్కలు అంటుకట్టే విధానం ఉందనే దాన్ని ఇది సూచిస్తుంది. ధ్వజారోహణ జరిగిన నేటి తేదీకి ప్రత్యేకత ఉంది. నేడు వివాహ పంచమి. ఇదేరోజున సీతారాముల కల్యాణం జరిగింది. ఇక, అభిజిత్ లగ్నంలో శ్రీరాముడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ విశిష్టమైన రోజున అదే అభిజిత్ లగ్న ముహూర్తంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల పారాచ్యూట్ తయారీ సంస్థ ఈ జెండాను తయారుచేసింది. సుదీర్ఘకాలం మన్నేలా పారాచ్యూట్ గ్రేడ్ వస్త్రంతో, పట్టుదారాలతో 25 రోజుల పాటు శ్రమించి దీన్ని తీర్చిదిద్దారు.

## రాయలసీమ రైతుల ఆదాయం పెంచేలా...

# ప్రణాళికలు..!!

రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలి

5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళిక రూపొందించాలి : సీఎం చంద్రబాబు

**అమరావతి :** రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతనిచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉద్యాన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారలుతో చర్చించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ స్కీమ్.. పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా ..2వ పేజీలో

జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు హాజరయ్యారు.



## జిల్లాల పునర్విభజనపై మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష

- జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు
- ఇటీవల మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు
- అధ్యయనం చేసిన మంత్రుల కమిటీ
- ప్రభుత్వానికి నివేదిక అందజేసింది
- జిల్లాల సరిహద్దుల మార్పు, రెవెన్యూ డివిజన్ల
- ఏర్పాటుపై సీఎం చంద్రబాబు కొన్ని సూచనలు
- అవసరం మేరకు, పరిమిత స్థాయిలోనే
- మార్పులు, చేర్పులు ఉండాలి
- తాజా సమీక్షలో దీనిపై ఓ తుది నిర్ణయం
- తీసుకునే అవకాశం ఉంది


..2వ పేజీలో

## దక్షిణ అండమాన్ సమీపంలో

# వాయుగుండం..!!

29 నుంచి ఏపీలో వర్షాలు

- ఇది రాబోయే 24 గంటల్లో ఉత్తర వాయవ్య దిశగా పయనించి
- వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది
- దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది
- రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల ప్రతిస్పందన నిర్వహణశాఖ హెచ్చరించింది
- ఇప్పటికే వేటకు వెళ్లిన వారంతా వెంటనే తిరిగిరావాలని సూచించింది




**విశాఖపట్నం:** మలక్కా జలసంధి ప్రాంతంలో, దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. నెమ్మదిగా కదులుతూ మరో 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉన్నట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాధ్ కుమార్ వెల్లడించారు. దీని ప్రభావంతో ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమ ..2వ పేజీలో

## జిల్లాల పునర్విభజనపై మంత్రులతో...

# సీఎం చంద్రబాబు సమీక్ష

**జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు**
**ఇటీవల మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు**
**అధ్యయనం చేసిన మంత్రుల కమిటీ**
**ప్రభుత్వానికి నివేదిక అందజేసింది**
**జిల్లాల సరిహద్దుల మార్పు, రెవెన్యూ డివిజన్ల**
**ఏర్పాటుపై సీఎం చంద్రబాబు కొన్ని సూచనలు**
**అవసరం మేరకు, పరిమిత స్థాయిలోనే**
**మార్పులు, చేర్పులు ఉండాలి**
**తాజా సమీక్షలో దీనిపై ఓ తుది నిర్ణయం**
**తీసుకునే అవకాశం ఉంది**

**అమరావతి :** జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు



హాజరయ్యారు. జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు ఇటీవల మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యయనం చేసిన మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దానిపై సీఎం చంద్రబాబు రెండు రోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఇదే అంశంపై సోమవారం కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా రెండు కొత్త జిల్లాలతోపాటు పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంతో రంపచోడవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటు అంశం తెరమీదకు వచ్చింది. రంపచోడవరం, చింతూరు డివిజన్లు కలిపితే తూర్పుగోదావరి జిల్లా మరింత పెద్దదిగా తయారవుతుందని భావిస్తున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. జిల్లాల సరిహద్దుల మార్పు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు కొన్ని సూచనలు చేశారు. మార్కాపురం (ప్రస్తుతం ప్రకాశం జిల్లా), మదనపల్లె (ప్రస్తుతం అన్నమయ్య జిల్లా), రంపచోడవరం కేంద్రాలుగా కొత్త జిల్లాల ఏర్పాటుకు సీఎం పచ్చజెండా ఊపారు. అవసరం మేరకు, పరిమిత స్థాయిలోనే మార్పులు, చేర్పులు ఉండాలన్నారు. తాజా సమీక్షలో దీనిపై ఓ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## రాయలసీమ రైతుల ఆదాయం పెంచేలా ప్రణాళికలు

**(మొదటిపేజి తరువాయి)** హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఉద్యాన పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రణాళికలు ఉండాలని దిశానిర్దేశం చేశారు.

## దక్షిణ అండమాన్ సమీపంలో

# వాయుగుండం..!!

జిల్లాల్లో ఓ మో స్తరు వర్షం కురిసే సూచనలు కనిపిస్తు న్నాయి. ప్రస్తుతం వాయుగుండం జార్జ్‌టౌన్ (మలేసియా)కి పశ్చిమాన 70కి.మీ, కుటామక్మూర్ (ఇండోనేసియా)కు తూర్పున 290 కి.మీ, నాన్‌కౌరి (నికోబార్ దీవులు)కు తూర్పుఆగ్నేయంగా 740కి.మీ, కార్ నికోబార్ (నికోబార్ దీవులు)కి తూర్పు ఆగ్నేయంగా 870కి.మీ దూరంలో కేంద్రీ కృతమై ఉంది. మరోవైపు నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు జనన్నాథరావు వివరించారు. ఇది రాబోయే 24 గంటల్లో ఉత్తర వాయవ్య దిశగా పయనించి వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల ప్రతిస్పందన నిర్వహణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన వారంతా వెంటనే తిరిగిరావాలని సూచించింది.

## నకిలీ మద్యం కేసు.. జోగి రమేశ్ సహా ఏడుగురికి

# రిమాండ్ పొడిగింపు

**విజయవాడ:** నకిలీ మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఎక్సైజ్ కోర్టు రిమాండ్ పొడిగించింది. నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీమంత్రి జోగి రమేశ్, జోగి



రాము, అద్దేపల్లి జనార్దన్‌రావుతో పాటు మరో నలుగురు నిందితుల రిమాండ్ గడువు నేటితో ముగియడంతో ఇవాళ కోర్టులో హాజరు పర్చారు. దీంతో నిందితుల రిమాండ్‌ను డిసెంబరు 9 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ప్రకృతి ప్రేమికులకు గుడ్ న్యూస్

### లాంచీలో సాగర్ - శ్రీశైలం లాహిరి లాహిరి

కృష్ణానదిలో లాహిరి లాహిరి లాహిరిలో.. అని పాడుకుంటూ దట్టమైన నల్లమల అటవీ అందాలను ఆస్వాదిస్తూ లాంచీ ప్రయాణం చేయాలనుకునే ప్రకృతి ప్రేమికులు,




పర్యాటకులకు తెలంగాణ పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. నల్లమల అటవీ అందాల మధ్య సాగే నార్జున సాగర్ నుంచి శ్రీశైలం లాంచీ జర్నీని ఈనెల 22నుంచి ప్రారంభించేందుకు టీజీటిడీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దట్టమైన నల్లమల అటవీ అందాలు, కృష్ణానది పరవళ్ల మధ్య నాగార్జునసాగర్ టు శ్రీశైలం వరకు సాగే లాంచీ ప్రయాణం పర్యాటకులకు మంత్రముగ్ధులను చేసే అనుభూతినిస్తుంది. నవంబర్ 22 నుండి తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో లాంచీ ప్రయాణం తిరిగి ప్రారంభం కానుంది. పర్యాటకులు, ప్రయాణికులు, భక్తుల కోసం టూర్ ప్యాకేజీలను పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రకటించింది. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలానికి రానుపోను పెద్దలకు రూ.3250, పిల్లలకు రూ.2,600 టికెట్ ధరలను నిర్ణయించింది. అలాగే నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు మాత్రమే వచ్చే పెద్దలకు రూ.2,000లు, పిల్లలకు రూ.1,600 వసూలు చేయనున్నారు. లాంచీలో ప్రయాణికులు నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణం ఉంటుంది. నదిలో సుమారు 110 కిలోమీటర్ల దూరం.. ఏకధాటిగా ఆరు గంటల లాంచీ జర్నీ ఉంటుంది. ప్రయాణంలో మధ్యాహ్నం భోజన సౌకర్యం లాంచీలోనే ఏర్పాటు చేశామని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 10:30 గంటలకు నాగార్జున సాగర్ నుండి లాంచీ బయలుదేరి సాయంత్రం 4:30 గంటలకు పాతాళగంగకు చేరుకుంటుంది. మరుసటి రోజు పర్యాటకులు, భక్తులు మల్లన్న దర్శనం చేసుకున్న తర్వాత లాంచీ నాగార్జునసాగర్‌కు తిరిగి బయలుదేరి వెళ్తుంది. అయితే శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటి వాటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుందని పర్యాటక శాఖ తెలిపింది. ఈనెల 22 నుండి ప్రతి శనివారము టికెట్ల బుకింగ్ ఆధారంగా సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని కొనసాగిస్తామని సంస్థ తెలిపింది. సోమవారం నుండి శుక్రవారం వరకు 100 టికెట్లను బుక్ చేసుకుంటే ప్రత్యేకంగా సాగర్ నుండి శ్రీశైలానికి లాంచీ ప్రయాణాన్ని ఏర్పాటు చేయనున్నట్లుగా అధికారులు తెలిపారు. ఆన్ లైన్ టికెట్ల కోసం %ఌఌష్‌న్రిఎఌ.అఅ% వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ :9848540371, 9848125720, అలాగే నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ 7997951023 ఫోను నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ఇకపై ఏపీలో ఆధార్‌ను మించిన ఫ్యామిలీ స్మార్ట్ కార్డ్స్..

## వీటి ప్రత్యేకతలు ఏంటో తెలుసా?

**ఏపీ ప్రజలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పబోతుంది. ఇకపై రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఆధార్‌ను మించిన సూపర్ స్మార్ట్ కార్డ్‌ను ఇవ్వబోతుంది. ఈ కార్డుతో లబ్ధిదారులకు అనేక రకాల ప్రయోజనాలు చేకూరనున్నాయి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలనీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు.**

రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని ఆదేశించారు.రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలన్నారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను కూడా అందులో చేర్చాలన్నారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు.




**వన్ సొల్యూషన్ ఫర్ ఆల్..** స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు , స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు.

**అర్హులందరికీ స్మార్ట్ కార్డులు..** కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు.

**ఒకే కార్డు ద్వారా పౌరసేవలు..** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం సూచనలు ఇచ్చారు. ఫ్యామిలీ కార్డును స్మార్ట్ కార్డుగా జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒకే కార్డు ద్వారా పౌరులు అన్ని ప్రభుత్వ సేవల్ని, పథకాలను అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలూ ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

# కరెంట్ చార్జీల పెంపు లేదు..

### తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..

**తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. జీహెచ్ఎంసీ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం.. ఓఆర్ఆర్ వెంట ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేస్తూ మహానగరాన్ని మరింతగా విస్తరించింది. మరోవైపు విద్యుత్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి, మూడో డిస్కం ఏర్పాటు, అండర్‌గ్రౌండ్ కేబుల్ సిస్టమ్, కొత్త పవర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సుదీర్ఘ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర లభించింది. నాలుగు



గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో జీహెచ్ఎంసీ విస్తరణ, విద్యుత్ రంగ సంస్కరణలు, క్రీడా, విద్య రంగ అభివృద్ధి వంటి పలు అంశాలపై కేబినెట్ విపులంగా చర్చించింది.. నిర్ణయాలు తీసుకుంది. 1. మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం: హైదరాబాద్ పట్టణీకరణ వేగం పెరుగుతున్న నేపథ్యంలో రాజధాని పరిసర ప్రాంతాలను ఒకే పట్టణ పరిపాలన కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్డు (ORR) వెంట ఉన్న 27 మున్సిపాలిటీలు/మున్సిపల్ కార్పొరేషన్లు జీహెచ్ఎంసీతో విలీనం కానున్నాయి. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ జీహెచ్ఎంసీలో వీలినం అవ్వనున్నాయి. విలీనం తర్వాత.. జీహెచ్ఎంసీ పరిధి భారీగా విస్తరించనుంది. జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. కొత్త ప్రాంతాలకు అదనపు నిధులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌరసేవల విస్తరణకు అవకాశాలు ఉంటాయి. 2. విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు: రాష్ట్రంలోని పెరిగిపోతున్న విద్యుత్ డిమాండ్, డిస్కంల నష్టాల నేపథ్యంలో క్యాబినెట్ ప్రధాన నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం ఉన్న TSSPDCL, TSNPDCL పై పేరుకుపోయిన రూ. 59,671 కోట్ల నష్ట భారం తగ్గించేందుకు ప్రభుత్వం జనవరి 2026 కల్లా మూడో డిస్కంను ఏర్పాటు చేయనుంది. మెట్రో వాటర్ బోర్డు వంటి రంగాలకు విద్యుత్ సరఫరా బాధ్యతలను ఈ కొత్త డిస్కం తీసుకోనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మాత్రం ప్రస్తుత డిస్కంలదే. 3. సోలార్ & థర్మల్ ప్రాజెక్టులకు గ్రీన్ లైట్: రాష్ట్రంలో 3,000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు కోసం టెండర్లు ఆహ్వానించనున్నారు. అదే విధంగా రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం లభించింది. పాల్వాంచ, మక్తల్ ప్రాంతాల్లో కొత్త ప్లాంట్ల అవకాశాలు పరిశీలించనున్నారు. కొత్త పరిశ్రమలు తమకావసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 4. హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ కేబుల్ సిస్టమ్: వర్షాలు, గాలివానల సమయంలో విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు హైదరాబాద్‌ను మూడు సర్కిళ్లుగా విడగొట్టి పూర్తి భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఇది అమల్లోకి వస్తే.. విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. టీ-ఫైబర్ కేబుళ్లను కూడా ఇదే సమయంలో ఏర్పాటు చేయనున్నారు. 5. విద్య, క్రీడా రంగాలకు ఉత్సాహకర నిర్ణయాలు: ములుగు జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో.. యంగ్ ఇండియా ఇన్‌టిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం 20 ఎకరాల భూమి కేటాయింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా కరెంట్ చార్జీల పెంపు ఉండదని మంత్రి శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు. డిస్కంల నుంచి కరెంట్ చార్జీలు పెంచాలనే ప్రతిపాదన మా వద్దకు రాలేదని స్పష్టం చేశారు.

## తెలంగాణలో పెన్షన్ పొందేవారికి శుభవార్త..

### ఇకపై ఆ ఇబ్బంది ఉండదు..

**చేయూత పింఛన్లు పొందే వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు వేలిముద్ర సమస్యలు రాకుండా ఉండేందుకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో అధికారులు ముఖ గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు. వేలిముద్ర స్కాన్ కాక ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల కోసం సెర్ప్ సిబ్బంది నేరుగా ఇళ్లకే వెళ్లి పింఛన్ ధృవీకరణ చేస్తున్నారు.**

చేయూత పింఛన్లు పొందే వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వేలిముద్ర సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో



అధికారులు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. పింఛన్ తీసుకునే సమయంలో ఇకపై వేలిముద్రపై ఆధారపడకుండా ముఖ గుర్తింపు యాప్ ద్వారా ధృవీకరణ చేయడం ప్రారంభించారు. వయస్సు ఎక్కువగా ఉండడం, ఆరోగ్య సమస్యలు, చర్మ సంబంధిత ఇబ్బందుల కారణంగా చాలామంది లబ్ధిదారులకు వేలిముద్ర స్కాన్ అవడం కష్టమవుతోంది. వేలిముద్ర తిరస్కరించబడితే ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి రావడం వృద్ధులకు పెద్ద ఇబ్బంది. ఈ పరిస్థితిని మార్చేందుకే అధికారులవి కొత్త చర్యలు ప్రారంభించారు. మేడ్చల్ జిల్లాలో మొత్తం 2.67 లక్షల మంది పింఛన్‌దారుల్లో పెద్ద సంఖ్యలో వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఉన్నారు. వీరిలో చాలామంది బ్యాంకులు లేదా తపాలా కార్యాలయాలకు రాలేని పరిస్థితుల్లో ఉండడంతో సెర్ప్ సిబ్బంది నేరుగా వారి ఇళ్లకే వెళ్లి ముఖ గుర్తింపు ప్రక్రియను పూర్తిచేస్తున్నారు. బ్యాంకులకు వచ్చే లబ్ధిదారుల గుర్తింపును కూడా ఇదే యాప్ ద్వారా త్వరగా పూర్తి చేస్తున్నారు. ముఖ గుర్తింపు ద్వారా ధృవీకరించిన సమాచారం సంబంధిత శాఖలకు పంపించేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీంతో పింఛన్ చెల్లింపులు ఆలస్యం కాకుండా సులభంగా పూర్తవుతున్నాయి. సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఈ విధానం లబ్ధిదారులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్త చెప్పారు. కాగా త్వరలోనే ఈ పద్ధతిని మొత్తం రాష్ట్రంలో అమలు చేయాలనే ప్రణాళిక ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.

## పరకామణి చోరీ కేసు.. సీఐడీ విచారణకు హాజరైన భూమన

**తిరుపతి:** తిరుమల పరకామణి చోరీ కేసులో వైకాపా నేత, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విచారణకు హాజరయ్యారు. విచారణకు రావాలని సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేయడంతో మంగళవారం సాయంత్రం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సీఐడీ తాత్కాలిక కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. తిరుమల శ్రీవారి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను చోరీ చేస్తూ పట్టుబడిన పరకామణి ఉద్యోగి రవిపై 2023 ఏప్రిల్ 7న కేసు నమోదైంది. అప్పట్లో తితిదే ఏవీఎస్‌వోగా పనిచేసిన సతీశ్ కుమార్ ఫిర్యాదు మేరకు తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈకేసులో భాగంగానే భూమనను సీఐడీ అధికారులు విచారించారు.



# ప్రజల సమస్యలే లక్ష్యంగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే ప్రవీణ్..

**గాయత్రి వార్తలు**
మండలంలోని బయ్యవరం గ్రామంలో జరిగిన 100 రోజులు 100 గ్రామాల ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు బుధవారం రోజు గాంధీ బొమ్మ దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు విన్నవించుకునేందుకు తరలి వచ్చిన గ్రామస్థులు.ప్రజల సమస్యను నేరుగా విని వాటిని పరిష్కరించేలా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఒక్కరి సమస్యను పరిశించే దిశగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన సాగుతుందన్న ఎమ్మెల్యే భాష్యం చెప్పారు.రెవెన్యూ సమస్యలను చిత్త శుద్ధితో పరిష్కరించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తనికి చేశారు.విద్యార్థులతో మాట్లాడి నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అదనపు గదులను



పరిశీలించారు.గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అధికారులు గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా సేవా భావంతో పని చేయాలని ఆయన సూచించారు.ప్రతి విషయం పై రికార్డులను నమోదు చేయాలని అన్నదాత సుఖీభవ సమస్యలను పరిష్కరించేలా వ్యవసాయ అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.రైతులను ఇబ్బంది పెడితే తగిన చర్యలు తీసుకుంటామనిఎమ్మెల్యే హెచ్చరించారు.జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించేలా పని చేయాలని అధికారులను సూచించారు. గ్రామంలో ఉన్నా గుంతలు పూడ్చి,డ్రైనేజీ పూడికలు తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మొగల్ జాన్ , మండల తహశీల్దార్ వివి నాగరాజు, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిటి. శ్రీనివాసరావు, మండల ఆయా శాఖల అధికారులు మరియు బయ్యవరం గ్రామ సర్పంచ్ చెన్నవరపు కాశీమ్మ శ్రీనివాసరావు, తలారి కోటేశ్వరరావు ఉప సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి యడ్ల శ్రీనివాసరావు, టిడిపి పార్టీ నాయకులు ఫైయ్యవుల శివ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె. మోహనరావు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మందడి నారాయణ, క్రోసూరు సొసైటీ చైర్మన్ కడియం శివనాగేశ్వరరావు, కొఠారు భాస్కరరావు, గొనెపల్లి పిచ్చయ్య గ్రామ టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డి బి ఎస్ లో ఘనంగా జరిగిన 76వ రాజ్యాంగ దినోత్సవం

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**
ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని మద్దూరు పాడులోని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్. M.L.S దేవకుమార్ ( Secretary & c.e.o Board for community development through Education Govt .of Andrapradesh) గారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజును గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఈ దినాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76



సంవత్సరాలు అయినదని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగం మనకు హక్కుల తో పాటు బాధ్యతలను కూడా ఇచ్చిందని వాటిని మనం బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ ఈ రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని, ఎన్నో దేశాల రాజ్యాంగాలను విపులంగా పరిశీలించి వాటిలోని మంచిని తీసుకుని భారత రాజ్యాంగాన్ని రచించి ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు . ఈ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చి మన దేశం గణతంత్ర రాజ్యాంగ మారింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి.వి. రావు మాట్లాడుతూ అంబేద్కర్ గారి నాయకత్వంలో రాజ్యాంగమును రూపొందించి ఆమోదించడం జరిగిందని నేటి భావితర పౌరులు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. పై కార్యక్రమంలో కళాశాల %ూ.ూ% జి.రమేష్ బాబు వివిధ భాగాల అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సిద్ధాంతాలను స్మరించిన కాంగ్రెస్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**
**:రిపోర్టర్ : రంజిత్**
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు బాలగురువం బాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ సుధా రామకృష్ణన్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీ సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ "భారత పౌరులకు సమాన హక్కులను అందించేందుకు, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం రిజర్వేషన్లు కీలకంగా వ్యవహరిస్తాయని అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారు" అని పేర్కొన్నారు. సమాజం ఆర్థిక, సామాజికంగా పురోగమించాలంటే రాజ్యాంగం అందించిన హక్కులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.డీసీసీ అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ "నేడు సమాజంలో అసమానతలు తగ్గి, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతున్నారంటే అది అంబేద్కర్ దూరదృష్టి, ఆయన రచించిన రాజ్యాంగం ఫలితం" అని అన్నారు.పలువురు నాయకుల పాల్గొనడం కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతా మోహన్, పీసీసీ పరిశీలకులు మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి కలిందర్,శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం



రెడ్డి,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్,సర్వేపల్లి సమన్వయకర్త హరి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్,జిల్లా కోశాధికారి వేలు,జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి,ఎస్టిటి సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, గౌస్ బాషా,కెకేసీ ఉపాధ్యక్షులు కృపానందం,నాయకులు యార్లపల్లి గోపి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లేబర్ కోడ్లపై సీఐటీయూ హెచ్చరిక

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్: రంజిత్**
కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ సిఐటియు నాయకులు బుధవారం పట్టణ నాలుగు మాడవీధుల్లో నిరసన తెలిపారు. అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు కార్మిక సంఘాలు నిరసన, ఉల్లంఘనకు దిగాయి. కార్పొరేట్ల అండదండలతో జీవితకాలం అధికారంలో ఉండాలన్న కాంక్షతో మోడీ కార్మిక చట్టాలను సవరిస్తున్నాడని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆరోపించారు. ఫలితంగా కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లపై వెనక్కి తగ్గకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, సంక్రాంతి వెంకటయ్య, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.




# పెదకూరపాడులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గాయత్రి వార్తలు**
పెదకూరపాడు లోని కచేరి సెంటర్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు జరిగితే అందరికీ హక్కులు లభిస్తాయన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం సామాన్యుడు సైతం ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందచ్చన్నారు. అయితే ఇటీవల కాలంలో ఎన్నికల్లో ధనం పాత్ర పెరిగిందన్నారు. దీనివల్ల ఉన్నత విద్యావంతులు నిజాయితీపరులు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారన్నారు. ఇది మంచి పరిణామం కాదన్నారు. ప్రజా కవి దర్శి శేషారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుత్తా వెంకటేశ్వర్లు, ఎం నరసింహారావు, ఏ సంజీవరావు, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన నిర్మాణ పనుల ప్రారంభం

**గాయత్రి వార్తలు**
గ్రామ అధిష్టాన దేవత శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ
ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**గాయత్రి వార్తలు**
గ్రామంలో శ్యామ్ మిత్రమండలి ఆధ్వర్యంలో మిత్రమండలి అధ్యక్షులు శిఖా శాంసన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు మన రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించి చట్టంగా మార్చిందన్నారు మన రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు మనం అందరం రాజ్యాంగానికి విధేయులుగా మన దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని శాంసన్ పిలుపునిచ్చారు మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి అందుకోసం దేవుని మీద కానీ, మహానుభావుల మీద గాని ఆధారపడవద్దని అంబేద్కర్ అన్నారని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేష కృషి చేశారన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఈ దేశ ప్రజల ఉమ్మడి ఆస్తి అన్నారు. ఆయన ఆలోచనలు ఆదర్శాలు నేటి తరానికి కాక భవిష్యత్తు తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మిత్ర మండలి కార్యదర్శి షేక్ జానీ భాష తదితరులు పాల్గొన్నారు.




# బయ్యవరంలో జరిగిన 100 రోజులు 100 గ్రామాల కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .

**గాయత్రి వార్తలు**
క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కి తమ సమస్యలు న్నవించుకునేందుకు తరలి వచ్చిన గ్రామస్థులు.ప్రజల సమస్యను నేరుగా విని వాటిని పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే.ప్రతి ఒక్కరి సమస్యను పరిశీలించే దిశగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన సాగుతుందనీ ఎమ్మెల్యే అన్నారు. రెవెన్యూ సమస్యలను చిత్త శుద్ధితో పరిష్కరించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు తమ సమస్యలను విన్నవించేందుకు తరలివచ్చారు ...



# ఆగ్నేయ వినాయక నూతన ప్రతిష్ఠలో పాలకమండలి, నేతలు ప్రత్యేక పూజలు





శ్రీకాళహస్తి,గాయత్రీ వార్తలు :రిపోర్టర్ : రంజిత్
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చతుర్మాడ వీధుల్లోని ఆగ్నేయ మూలలో కలియబెడుతున్న ఆగ్నేయ గణపతి స్వామి దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. 25-11-2025 మంగళవారం సాయంత్రం 6 గంటలకు బేరి వారి మండపంలో మంత్ర కళశాభిషేకం, 26-11-2025 ఉదయం 10 గంటలకు ఆగ్నేయ వినాయక విగ్రహ ప్రతిష్ఠ, కలశ స్థాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు శ్రీ కొట్టే సాయి ప్రసాద్ , ఆలయ ఈఓ బాపిరెడ్డి , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ , పాలకమండలి సభ్యులు కోలా విశాలాక్షి, వాకచర్ల గుర్రప్పశెట్టి , అలాగే స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయం చేకూర్చారు.

# మత్తు దిగేలా పోలీసు నిఘా

గాయత్రి వార్తలు
పోలీసు వ్యవస్థ గట్టి నిఘా పెట్టడంతో యువతపై మత్తు వల విసురుతున్న వ్యక్తులు పట్టుబడుతున్నారు.



వారం రోజుల వ్యవధిలో ఎండీఎంఏ విక్రయ, కొనుగోళ్లకు సంబంధించి 8 మందిని అరెస్టు చేశారు.
పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో పెట్టి వాటిని సరఫరా చేస్తుండడం గమనార్హం.
మత్తు పదార్థాల విక్రయదారులు తెలివిగా.. యువతకు అలవాటు చేసి.. బానిసలుగా మారుస్తున్నారు. వృత్తి విద్యలో ఉన్నత చదువులు చదువుతున్నవారినే లక్ష్యంగా ఎంచుకుంటూ చాపకింద నీరులా కార్యకలాపాలు సాగిస్తున్నారు. మరోవైపు గంజాయికి బానిసలుగా మారినవారు మత్తు సరిపోవడం లేదని ఎండీఎంఏ కొనుగోలు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

### బెంగళూరు నుంచి..

బెంగళూరు నుంచి ప్రైవేటు బస్సుల్లో ప్రయాణికుల మాదిరిగా రాకపోకలు సాగిస్తూ మత్తు పదార్థాలను ఇక్కడికి సరఫరా చేస్తున్నారు. అక్కడ రాత్రివేళ బయలుదేరి తెల్లవారుజామున గుంటూరుకు చేరుకుంటున్నాయి. ఆ సమయంలో అటు బెంగళూరుగానీ.. ఇక్కడ గుంటూరులోనూ తనిఖీలు లేకపోవడం వారికి కలిసొస్తోంది.

### పక్కా ప్రణాళికతో..

గత వైకాపా పాలనలో మత్తు పదార్థాల రవాణా విచ్చలవిడిగా ఉండేది. అప్పట్లో మత్తుకు బానిసలైనవారి వివరాలు ఎండీఎంఏ విక్రయదారుల వద్ద ఉన్నాయి. వీటి ఆధారంగా ఆన్‌లైన్‌లో డబ్బులు జమ చేస్తే కొరియర్ వ్యక్తుల ద్వారా ఇక్కడికి సరఫరా చేస్తున్నారు. పాత నేరగాళ్లపై నిఘా పెట్టిన పోలీసులకు అసలు విషయం తెలిసింది. దీంతో పక్కా ప్రణాళికతో నిఘా పెట్టి ఎండీఎంఏ సహా కొరియర్లు, కొనుగోలుదారులను పట్టుకోగలిగారు. ఇటీవల పట్టుబడిన రెండు ఘటనల్లోనూ ఎండీఎంఏ మత్తు పదార్థాన్ని బెంగళూరు నుంచి జిల్లాకు ప్రైవేటు బస్సుల ద్వారా రవాణా చేయడం గమనార్హం. గతంలో గుంటూరుకు చెందిన వైకాపా ప్రజాప్రతినిధి బంధువులు బెంగళూరు నుంచి మత్తుపదార్థాలు తెచ్చి జిల్లాలో విక్రయించేవారు. అప్పట్లో ఓసారి బస్సులో తీసుకొస్తూ పోలీసులకు పట్టుబడగా.. నాటి ప్రజాప్రతినిధి పోలీసులపై ఉన్నతస్థాయిలో ఒత్తిడి తెచ్చి తన వారిని తప్పించారు. అప్పట్లో మొదలైన రవాణా నేటికీ కొనసాగుతోంది.

### లోతుగా పరిశీలిస్తే..

జిల్లాలో కొనేవారు ఉండడం, విక్రేతలకు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తుండడంతో మత్తుపదార్థాల రవాణాకు కొరియర్లను ఉపయోగించుకుంటున్నారు.
పోలీసులు మరింత లోతుగా పరిశోధన చేసి.. పాత్రధారులతోపాటు సూత్రధారులను కూడా పట్టుకోగలిగితే మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట పడుతుంది. ఇప్పటికే ప్రత్యేక బృందంతో ప్రత్యేక దృష్టి సారించారు.

# పూడి గ్రామంలో 'అన్నదాత సుఖీభవ' ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంటి ఇంటి పరామర్శ

తొట్టంబేడు, నవంబర్ 26, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం భాగంగా పూడి గ్రామంలో బుధవారం ప్రత్యేక పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మార్గదర్శకాలను అనుసరించి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా గ్రామానికి చేరుకుని రైతుల్ని ఇంటి ఇంటికీ వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రైతుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వంనుంచి జమ కావలసిన 'అన్నదాత సుఖీభవ' నగదు అందిందా లేదా అనే విషయంపై ప్రత్యక్షంగా విచారణ జరిపారు. పశువుల దాణా పై ప్రభుత్వం అందిస్తున్న 50% సబ్సిడీ వివరాలు కూడా గ్రామస్థులకు తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ "ఈసారి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిజంగా అమలవుతున్నాయి. మాకు లభిస్తున్న ప్రయోజనాలు గ్రామంలో పండగ వాతావరణం సృష్టించాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు,వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,యూనిట్ ఇంచార్జ్ లెక్కల మురళీ నాయుడు, ఎం.డి.ఓ,అగ్రికల్చర్ %ూాజు% సురేంద్ర రెడ్డి,వెటర్నరీ %ూాణ% గోవింద భాస్కర్,మాజీ %వీూజ% మునిరత్నం,బూత్ ఇంచార్జ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ముఖ్య రైతులు



శేషం నాయుడు, వసంత్ నాయుడు, పురుషోత్తం నాయుడు సహా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీకాళహస్తిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతున్న కమిషనర్ భవాని ప్రసాద్

శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :రిపోర్టర్ : రంజిత్
శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. గత ప్రభుత్వంలో మురికిపాలిటీగా పేరొందిన శ్రీకాళహస్తిని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు విస్తృత కార్యక్రమాలు ప్రారంభించారు. పారిశుధ్య నిర్వహణలో




ముందెన్నడు లేని రీతిలో ఆర్టీసీ బస్టాండ్ కూడలి నుంచి ఏరియా హాస్పిటల్, దక్షిణ కైలాస్ నగర్, లోతట్టు ప్రాంతాల వరకు రోడ్లను చదును చేసి, మొక్కల పెంపకానికి అనువుగా ఎర్ర మట్టిని వేయించారు. అన్నా క్యాంటీన్ల పరిసరాల్లో కూడా ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారు. మొంథా, సన్యా తుఫాన్ల ప్రభావంతో కురుస్తున్న వర్షాల సమయంలో ఎక్కడా మురికి నీరు నిల్వకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అలాగే డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అమలు చేశారు. కాల్వలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఉన్నతాధికారుల సూచనల మేరకు తొలగించి, డ్రైనేజ్ వ్యవస్థను సక్రమీకరించారు. ఇకపోతే, అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాలని, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు పురప్రజలు కమిషనర్ భవాని ప్రసాద్‌ను కోరుతున్నారు.

# సీతారాంపేటలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రైతుల సమక్షంలో పరిశీలన
- ఏర్పేడు మండలం, నవంబర్ 26, గాయత్రి వార్తలు:

రిపోర్టర్ : రంజిత్
గాయత్రి వార్తలు
రైతుల సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సీతారాంపేట గ్రామంలో బుధవారం ఒక రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా హాజరై






రైతులకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆసక్తితో అడిగి తెలుసుకున్నారు , స్థానిక సమస్యలకు తగిన పరిష్కారాలను సమగ్రంగా పరిశీలించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రైతుల సమస్యలు ప్రభుత్వానికి చేరుస్తామని, అవసరమైతే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# టిడిపి సీనియర్ నాయకుడు లక్కమనేని మధుబాబు తల్లి సావిత్రమ్మ మృతి

- పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు

శ్రీకాళహస్తి, నవంబర్ 26,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు మాతృమూర్తి సావిత్రమ్మ బుధవారం మృతిచెందారు. ఆమె పార్థివ దేహానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన సతీమణి బొజ్జల రిషిత రెడ్డి స్వయంగా హాజరై పూలమాల అర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దంపతులు, వారి



కుటుంబం ధైర్యంగా ఉండాలని దేవుని వద్ద ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు,టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, తొట్టంబెడు ఇంచార్జ్ ముని రాజ నాయుడు , ఐ టి డి పి ఖాదర్, సిద్దలయ్య,జీ మధు బాబు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జాలుగంటి కుటుంబ వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, నవంబర్ 26,గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్ శ్రీకాళహస్తి పట్టణంలో జాలుగంటి శ్రియ లక్ష్మీ హర్షిత్ రాజ్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహోత్సవంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులను ఆశీర్వదిస్తూ సుఖసంతోషాలు నిండిన జీవితం గడపాలన్నారు